www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 7, ఏప్రిల్ 2025 పేజీలు: 04





# అంగరంగ వైభవంగా..

# రాములోరి కళ్యాణం

- మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-ఏప్రిల్ 06:

అంగరంగ వైభోగంగా సీతారాముల కల్యాణ మహోత్సవానికి పట్టవస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఆదివారం పాలకుర్తి మండలంలోని వల్మీడి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. స్వామి వారి కళ్యాణానికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. మరో భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన వల్మీడికి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు.

మిగతా 2లో..



# అన్యోన్య జీవితానికి ఆదర్శం

# సీతారాములు



- పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 6:

భార్యాభర్తల అనుబంధానికి అన్నదమ్ముల అనురాగానికి, తండ్రి కొడుకుల మమకారానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సీతారాములు అందరికీ ఆదర్శప్రాయులని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా గోపాల్పేట మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలోని సీతారామ లక్ష్మణులకు ఆదివారం ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులతో స్వామి వారికి

మిగతా 2లో..





# అంగరంగ వైభోగంగా రాములోరి కల్యాణం

(మొదటిపేజీ తరువాయి..)

దేవాలయ క్యూలైన్లలో వేలాది మంది భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు 10 వేల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. కళ్యాణానికి వచ్చిన భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. మరో భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన వల్మీడిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నామన్నా రు. ఇదే విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా పాడి పం టలు బాగా పండి, అందరూ సుఖ సంతోషాలతో ఉండాల ని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.









# అన్యోన్య జీవితానికి ఆదర్శం సీతారాములు



(మొదటిపేజీ తరువాయి..)

కళ్యాణం చేయించారు. మొదటగా వారు వనపర్తి పట్టణంలోని రామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయంలోనూ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వనపర్తి పట్టణం మర్రికుంటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంద భార్గవి, వనపర్తి మండల మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, శివన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

- భక్తులతో మార్మోగిన ఆంజనేయ స్వామి ఆలయం

ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 6:

గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అదివారం వైభవంగా నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా సిఐ రవీందర్ ఎస్సై కమలాకర్ పా ల్గొన్నారు. గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో సీతా రామ కల్యాణ వేడుక కమనీయంగా జరిగింది. కల్యాణానికి ముందు సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవ విగ్రహాలను హ నుమంతు వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహిం చారు. గ్రామంలో ప్రతి ఒక్కరు హాజరైన వేడుకను తిలకించారు. కల్యాణ వేదికపై ఉత్సవ విగ్రహాలను ఉంచి, అందంగా అ లంకరించి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ క ల్యాణ తంతు నిర్వహించారు. గ్రామ ప్రముఖులు ముఖ్య అ తిథిగా పాల్గొని స్వామి అమ్మ వార్లకు పట్టువస్త్రాలు, తలం బ్రాలు సమర్పిం చారు. భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కమనీయం సీతారాముల కళ్యాణం

నర్సింహులపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/కొమిరే యాకయ్య)-ఏప్రిల్ 6:

మండల కేంద్రంతో పాటు రామన్నగూడెం, పడమటి గూడెం, కొమ్ములవంచ, పెద్దనాగారం గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సిం హులపేటలో శ్రీ యోగానంద లక్ష్మీ నారసింహస్వామి దేవా లయంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని జై హనుమా న్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత రమణీయంగా జరిగింది.ముందుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అలంకరించిన కళ్యాణ వేదికపై వేద పండితుల మం త్రోచ్ఛారణ మధ్య అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యా ణం కన్నుల పండువుగా జరిగింది.కళ్యాణానికి ముందుగా ఉత్సవ మూర్తులను ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు కొండబత్తిని జగదీశ్వర్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, అలువాల నవీన్ దంపతులు పుస్తే మెట్టెలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణ ఘట్టాన్ని తిలకిస్తూ రామనామ స్మరణతో ప్రాంగణం మార్మోగింది. జీలకర్ర బెల్లం ఘట్టాన్ని భక్తులు కనులారా వీక్షించారు.కళ్యాణ ఘట్టం సమయంలో మాంగల్యాన్ని కళ్ళకు అద్దుకొని వారి భక్తిని చాటుకున్నారు. శ్రీ యోగా నంద లక్ష్మి నారసింహస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ కుమారాచార్యులు, శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రధానా ర్చకులు దేవేంద్ర శర్మ ఆధ్వర్యంలో మాంగల్య ధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో రథోత్సవాన్ని ఘ నంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ కమిటీ సభ్యులు అలువాల నవీన్, అనుమండ్ల వెంకట్ రెడ్డి, బొల్లం రమేష్ బాబు, కొండబత్తిని జగదీశ్వర్, కల్లెడ మధు, బండి రమేష్, కొండబత్తిని రవికుమార్, ఈరగాని ముత్తయ్య, కొం డ్రెడ్డి క్రాంతి రెడ్డి, కడుదుల రామకృష్ణ, పొన్నం శ్రీకాంత్, చౌడవరపు శ్రీనివాస్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# వనపర్తి జిల్లాలో వైభవంగా సీతారాముల కల్యాణం

**-హాజరైన బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దంపతులు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లాలో సీతా రాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఏదుల మండల కేంద్రంలోని ఎర్రగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో, కొత్తకోట మున్సిపాలిటీలోని రాఘవేంద్ర స్వామి ఆలయం లో, పెద్దమందడి మండలం చిల్కటో నీపల్లి గ్రామంలో నిర్వహించిన కళ్యాణోత్సవ వేడుకలకు బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలకు విచ్చేసిన రాచాల దంపతులను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లా డుతూ సీతారాముల వారి చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాల తో జీవించాలని, ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసి, మంచి పంటలు పండి, రైతులకు అధిక రాబడి రావాలని ఆకాంక్షిం చారు. అదేవిధంగా



విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని పార్లమెంటులో ఆమోదం పొందేలా చూడాలని సీతా రాములను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, ఏదుల మాజీ సర్పంచ్ మశన్న, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, కొత్త కోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, వన పర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, ఏదుల మండల అధ్యక్షుడు హనుమంతు, ప్రధాన కార్యదర్శి జానకిరామ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, రామన్ గౌడ్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.



## నాచారంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

నేటి ఫోకస్ న్యూస్,నాచారం:

శ్రీ సీతారామ కళ్యాణం మహెూత్సవం నాచారంలోని రాఘవేంద్ర నగర్ కాలనీ ఎల్లమ్మ టెంపుల్ వద్ద రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవ వేడుకలకు శివ నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు డాక్టర్ రమేష్ దంపతులు, సి ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ యజమాని మల్లేష్ దంపతులు పాల్గొని సీతా సమేత శ్రీరామచంద్రమూర్తికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు డాక్టర్ రమేష్ దంపతులు, సిఎస్ బ్రదర్ మల్లేష్ దంపతులతో స్వామివారి కళ్యాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కమనీయం సీతారాముల కళ్యాణం

నర్సింహులపేట నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి కొమిరే యాకయ్య ఏప్రిల్ 6

మండల కేంద్రంతో పాటు రామన్నగూడెం, పడమటిగూడెం, కొమ్ములవంచ, పెద్దనాగారం గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సింహులపేట గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీ నారసింహస్వామి దేవాలయంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని జై హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత రమణీయంగా జరిగింది.ముందుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అలంకరించిన కళ్యాణ వేదికపై వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండువుగా జరిగింది.కళ్యాణానికి ముందుగా ఉత్సవ మూర్తులను ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తులు కొండబత్తిని జగదీశ్వర్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు,అలువాల నవీన్ దంపతులు పుస్తే మెట్టెలు సమర్పించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణ ఘట్టాన్ని తిలకిస్తూ రామనామ స్మరణతో ప్రాంగణం మార్మోగింది. అనంతరం దాతల సహకారంతో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.సాయంత్రం పురవీధుల్లో రథోత్సవాన్ని ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో జై హనుమాన్ కమిటీ సభ్యులు అలువాల నవీన్,అనుమండ్ల వెంకట్ రెడ్డి,బొల్లం రమేష్ బాబు,కొండబత్తిని జగదీశ్వర్,కల్లెడ మధు,బండి రమేష్,కొండబత్తిని రవికుమార్,ఈరగాని ముత్తయ్య, కొండ్రెడ్డి క్రాంతి రెడ్డి, కడుదుల రామకృష్ణ, పొన్నం శ్రీకాంత్, చౌడవరపు శ్రీనివాస్, గౌని ఉపేందర్, మంచినీళ్ల రఘు,గౌని యాదగిరి, గుండాల బిక్షం, కొండ్రెడ్డి యాకుబ్ రెడ్డి, ఎరానాగి వెంకన్న, ఎర్ర నర్సయ్య, ఎల్లావుల యాకన్న,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 06

ఆదివారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. తదుపరి బూత్ అధ్యక్షుడు బైన కిరణ్ కుమార్ బిజెపి జెండాను ఎగరవేశారు. దీనిలో భాగంగా మండల ప్రోగ్రాం కన్వీనర్ కట్టోజు భాస్కరాచారి మాట్లాడుతూ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి దేశంలో అతిపెద్ద పార్టీగా మారిందని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో సమగ్రంగా పరిపాలన జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ కుమార్, రామకృష్ణ, అజయ్, మురళి, సందీప్, కిట్టు, సాయి చరణ్, సుధీర్, ప్రశాంత్, ఎల్లయ్య, సంజీవ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టిన ఎస్సై సృజన్

ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 06 దేవరుప్పుల

దేవరుప్పుల మండలం లోని మన్ పహాడ్ గ్రామంలోని వాగు నుండి ఇతర మండలాలకు రాత్రి సమయంలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్ఐ నిందితులు బోడోని కుంట తండాకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు భూక్యా రవి, ధరావత్ మోహన్ లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ ఆపరేషన్ లో ఎస్ఐ సృజన్ కుమార్,పోలీస్ సిబ్బంది యాకేశ్, గౌస్ పాషా,ప్రవీణ్ ఉన్నారు. ఎస్ ఐ



సృజన్ మాట్లాడుతూ ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న తొర్రూరు చిన్నారులు

తొర్రూరుఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 06



భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన సంక్రాంతి స్వర్ణ నంది పురస్కార వేడుక కార్యక్రమంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలో తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన బేడ బుడగ జంగాల ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ తూర్పాటి పాండు మనవరాలు తూర్పాటి కీర్తి కిరీటాలు చిన్నారులు తూర్పాటి బన్నాలి,కిన్నెర ప్రశాలి ప్రతిభ పాటవాలను గుర్తించి సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారాన్ని అందించి సత్కరించినట్లు భారత్ ఆర్ట్ అకాడమీ ఫౌండర్ లలితారావు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ పట్టణానికి చెందిన తూర్పాటి నీలేష్-రూపా దంపతుల కూతురు తూర్పాటి బాన్సాలి, కిన్నెర ప్రకాష్- వైశాలి దంపతుల కూతురు కిన్నెర ప్రశాలి లు భారత్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ లలితారావు చేతుల మీదుగా సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారం అందుకున్నారు. పురస్కారం అందుకున్న విద్యార్థుల గ్రాండ్ ఫాదర్ తూర్పాటి పాండు మాట్లాడుతూ మా మనవరాళ్లు కూచిపూడికి ఎంపికై అవార్డు అందుకోవడం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో మంచి ప్రతిభ కనబరిచి గుర్తింపు సాధించాలని కోరారు.అనంతరం తూర్పాటి బన్సాలి, కిన్నెర ప్రశాలి మాట్లాడుతూ భవిష్యత్తులో కూచిపూడి నృత్యానికి వన్నె తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు.తమ ప్రతిభను గుర్తించి పురస్కారాన్ని అందించిన భారత్ ఆర్ట్ అకాడమీ ఫౌండర్ లలితారావు, ఆ సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న తూర్పాటి బాన్సాలి, కిన్నెర ప్రశాలి లను బేడ బుడగ జంగాల ప్రతినిధులు పలువురు అభినందనలు తెలిపారు.

# ఎస్ఎల్బిసి వద్ద మట్టితోవ్వకాలు నేటికీ 41 రోజుకు చేరుకున్న సహాక చర్యలు

**అచ్చంపేట నియోజకవర్గం నీటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 6**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఆదివారం నాటికి 41 రోజులకు చేరుకున్నాయి. సొరంగ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నట్లు టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. ఆదివారం ఎస్ ఎల్బీసీ టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సహాయక బృందాల ఉన్నతాధికారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ రెట్టింపు సహాయక సిబ్బంది తో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సహాయక బృందాలకు శు భాకాంక్షలు తెలియజేశారు. కుటుంబాలతో జరుపుకోవాల్సిన పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందించారు.





**ప్రతిరోజు 20 మీటర్ల పొడవున శిఖలాలు తొలగింపు..**

ఎస్ ఎల్ బి సి, సొరంగం లో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు ప్రతి రోజూ 20 మీటర్ల మేర చేపడుతూ, స్టీల్ భాగాలను కత్తిరిస్తూ టన్నెల్ బయటికి తరలిస్తున్నారు. అలాగే నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల మోటార్ పంపుల ద్వారా బయటికి పంపింగ్ చేస్తున్నారు. ప్రమాద ప్రదేశంలో జిఎస్ఐ, నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం పరిశీలిస్తూ సహాయక బృందాలకు అవసరమైన సూచనలు సలహాలు అందజేస్తున్నారని, దక్షిణ మధ్య రైల్వే సహాయక సిబ్బంది నిరంతరం స్టీల్ కత్తిరించే పనులు చేపడుతూ మట్టి తవ్వకాలకు అనుగుణంగా కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు.

టన్నెల్ లోపల సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందిని , సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులను ,సహాయక సిబ్బంది కి కావలసిన సౌకర్యాలను, సామాగ్రిని, పౌష్టికాహారాన్ని అందిస్తున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్ట్ ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, పాల్గొన్నారు.

# కమనీయం.. రమణీయం రాములోరి కల్యాణం

**తొర్రూర్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 06**

పట్టణ కేంద్రంలోని పలు భక్త మండల్లు, సంఘాల వారు శ్రీ సీతా రాముల కళ్యాణం ను ఘనంగా నిర్వహించారు. పాటిమీద ఉన్న సీతా రామమందిరం ప్రాంగణం వద్ద కల్యాణ వేడుకలు ఆదివారం ప్రాతఃకాల పూజ, ఉదయం9 గంటలకు జరుగగా, రామ మందిరం నుండి మంగళ వాయిద్యాలతో శ్రీ సీతారామచంద్రుల ఉత్సవ మూర్తులతో ఊరేగింపు గా బయలుదేరి ఉదయం 11 గంటలకు శివాలయం దగ్గర ఎదురుకోలు కార్యక్రమం ఉత్సాహం గా జరిగింది. అనంతరం పాటిమీద సీతారా మ మందిర ప్రాంగణంలో అభిజిత్ శుభలగ్న ముహూర్తమున శ్రీ సీతారాములకళ్యాణ మహోత్సవం పురోహితులు కొల్లావజ్జుల రమేష్ శర్మ రేణుకుంట్ల శివ, కళ్యాణం ను స్వామి వారి ప్రవర, కంకణ యజ్ఞపవిత ధారణ జీలకర్ర బెల్లం, మంగళ సూత్రం ధారణ, తల్లాంబ్రాలు వివాహ తంతు ను వేద మంత్రాల తో ఘనంగా నిర్వహించారు.క్యూ లైన్ లో స్వామివారి అక్షింతలు, తీర్థ ప్రసాద వితరణ,సాయంత్రం హవనం పూర్ణాహుతి, సాయం త్రం 6 గంటల నుండి శ్రీ సీతారా మ చంద్రమూర్తి సపరివార సమేతంగా పట్టణ ప్రధాన వీధిలో ఊరేగింపు కార్యక్రమంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో వ్యాపారస్తులు



భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో 'నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతు పట్టణం లో భక్తి భావాన్ని పెంచుతూ శ్రీ సీతా రాముల కళ్యాణం వ్యాపార సంస్థ ఎన్నో ఏళ్ళు గా నిర్వహించడం అభినందనీయం అన్నారు. అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మచ్చ సురేష్, తల్లాడ హీరాధర్ చిదురాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చలువాది సత్యనారాయణ, పెరుమాళ్ళ చక్రపాణి ,సలహా కమిటీ సభ్యులు మచ్చ లక్ష్మయ్య పంజాల ఉపేందర్,బోనగిరి శంకర్ సహాయ కార్యదర్శులు, వాఖ్యత ఇమ్మడి రాంబాబు,మాజీ అధ్యక్షులు సలహా కమిటీ భాధ్యులు వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు పురప్రముఖులు మహిళలు, సి ఐ గణేష్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు. భక్తి సంగీత విభవరి, చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

అదే విధంగా పట్టణం లో స్వామివివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సీతా రాముల కళ్యాణం లో ఝాన్సీ రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు వజీనేపల్లి అనిల్ కుమార్, కుర్ర శ్రీనివాస్, గట్టు కమలాకర్, తో పాటు బుద్ద శేఖర్, రేగురి శ్రీనివాస్, చర్వీరాల కిరణ్ పాల్గొనగ, మురళి కృష్ణ మందిరం లో మండల, పట్టణ ఆర్య వైశ్య సంఘం, ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ప్రొద్దుటూరు గౌరీశంకర్ బిజ్జల అనిల్,మచ్చ సోమయ్య, మెహన్ రెడ్డి,రమేష్ జమున, టీచర్స్ కాలనిలో వినాయక అసోసియేషన్,యాకయ్య, విజయ్, దుబ్బ తండా వద్ద హనుమాన్ దేవాలయం లో శ్రీ సీతా రాముల కల్యాణమును ఆయా సంఘాల బాధ్యులు ఘనంగా నిర్వహించారు....



# రమణీయం.. రాములోరి కల్యాణం -ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 06:**



శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని ఉప్పరగూడెం, గ్రామాల్లో ఆదివారం సీతారాములు కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రామాలయాలు, అంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టు వస్త్రాలతో స్వామివార్లను అలంకరించారు. కల్యాణ మండపాల్లో అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ భక్తుల జయజయ ధ్యానాల మధ్య కల్యాణ తంతూ జరించారు. సీతారాములు కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కనులార తిలకించారు. ఆయా గ్రామా దాతలు, యువకుల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదాలు, పానకం, నీళ్ల బాటిళ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు వేముల వెంకన్న దుంపల శ్యామ్ ముసుకు శోభన్ అనిల్ మేనక ఓరుగంటి సౌజన్ గ్రామ ప్రజలు తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక..

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 06**



మండలం లోని చెర్లపాలెం గ్రామంలోని మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొత్త శ్రీధర్ రెడ్డి, ఎక్కటీ వాసుదేవ రెడ్డి, జున్నుగా అనంతరెడ్డి, నూతన అధ్యక్షుడిగా సముద్రాల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గజ్జి యాకన్న, కోశాధికారిగా కట్ల మునీందర్, ఉపాధ్యక్షుడిగా గజ్జి మహేష్, సహాయ కార్యదర్శిగా చీకటి అజయ్, గౌరవ సలహాదారులుగా అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, సముద్రాల వెంకన్న, పులుగుజ్జ ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులుగా రామ్మోహన్ రెడ్డి, ఎద్దు ఐలయ్య, సంతోష్, యాకయ్య, నవీన్, సైదులు, గౌస్, సతీష్, మధుసూదన్ రెడ్డి, శివ యాకయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల వెంకన్న, గజ్జి యాకన్న లు మాట్లాడుతూ మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చిన ప్రతిక్షణం అందుబాటులో ఉంటూ ఆ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా మమ్ములను ఎన్నుకోవడానికి సహకరించిన కమిటీ మెంబర్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.